## ఎల్లమ్మ కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి



అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి తలసాని

అమీర్‌పేట్, జూన్ 19 : బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవ ఏర్పాట్లను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోమవారం పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ, జలమండలి, పోలీస్, విద్యుత్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య విభాగాలకు చెందిన అధికారులతో కలిసి దేవాలయ ఆవరణలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేలా ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూ లైన్లను పెంచామని తెలిపారు. దేవాలయం ఎదురుగా ఉన్న రహదారిపై నిర్వహిస్తున్న అమ్మవారి కల్యాణోత్సవాన్ని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మునుపెన్నడూ లేనంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్షలాదిగా తరలి వస్తున్న భక్తుల ఆకలి తీర్చేందుకు బల్కంపేట, ఎస్ఆర్‌నగర్ పరిసరాల్లో అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమన్నారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి దేవాలయ చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, ఈవో అన్నపూర్ణ, పాలక మండలి సభ్యులతో పాటు జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, డిప్యూటీ కమిషనర్ మోహన్‌రెడ్డి, జలమండలి జీఎం హరిశంకర్, ఏఎంవోహెచ్ డాక్టర్ భార్గవ్ నారాయణ ఉన్నారు.

## అమ్మవారికి మకర తోరణం సమర్పణ




బల్కంపేట ఎలమ్మ అమ్మవారి కల్యాణోత్సవ ఉత్సవ మూర్తి మకర తోరణాన్ని సనత్‌నగర్‌కు చెందిన ఆర్‌బీ నరేశ్ సమర్పించుకున్నారు. సోమవారం ఉదయం దేవాలయ అధికారులకు ఈ మకర తోరణాన్ని నరేశ్, పావని దంపతులు ఆలయ అర్చకులకు అందజేశారు. మాజీ కార్పొరేటర్ శేషుకమారి పాల్గొన్నారు. –అమీర్‌పేట్, జూన్ 19




# హరితహారంతో ఆకుపచ్చ తెలంగాణ

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- హరితోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



ఎస్పీఆర్‌హిల్స్ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, జూన్ 19 : హరితహారంతో ఆకు పచ్చని తెలంగాణ ఆవిష్కృతమైందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రహ్మత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా 1000 మంది పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం దేశానికి ఆదర్శమని అన్నారు. తెలంగాణలో ఏ మూలకు వెళ్లిన పచ్చదనంతో పరవశిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ



విద్యార్థులతో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

బాధ్యతగా మొక్కలు నాటాలని..రేపటి తరం కోసం మొక్కలు నాటడం అవసరమని పేర్కొన్నారు. గ్రీష్మ తాపం నుంచి కాపాడుకోవడానికి..మనిషికి అవసరమైన ప్రాణవాయువును అందించేందుకు మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. హరితహారం వల్లే తెలంగాణలో పుష్కలంగా వర్షాలు కురుస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీసీ రమేశ్, కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, దేదీప్యరావు, సీఎన్ రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సందీవ, ప్రదీప్, కృష్ణమోహన్, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్, వేణుగోపాల్ యాదవ్, నజీర్, సుబ్బరాజు, గజ్జల బాలకృష్ణ, జఫ్పార్, గని, జబ్బార్, ఫయాజ్, గఫూర్, సురేందర్, అర్షద్, మహేశ్, లింగరాజు, విలియం, మల్లేశ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కు కంచుకోట జూబ్లీహిల్స్



ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు ఓటరు జాబితాను అందజేస్తున్న బూత్ కమిటీ నేతలు

ఎర్రగడ్డ, జూన్ 19: సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సూచించారు. బోరబండ డివిజన్ వార్డు కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సైట్-5 కాలనీ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంతో పని చేస్తున్నారు కాబట్టి జూబ్లీహిల్స్ బీఆర్‌ఎస్ పార్టీకి కంచుకోటగా మారిందని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని గడప గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్నదన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో గోరంత చేసి కొండంత ప్రచారం చేసుకునే వారని.. మనకు ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఏమి చేశారో రాష్ట్ర ప్రజలకు తెలుసునని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తయిన అంశాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అదే విధంగా దళితుల కోసం దళిత్ స్టడీ సెంటర్ కూడా ఏర్పాటైందని పేర్కొన్నారు. నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రిజర్వాయర్ నిర్మాణం, పేదల కోసం మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్ త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. కోట్ల రూపాయల అభివృద్ధి గురించి నియోజకవర్గంలోని అందరికీ తెలియాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, విజయకుమార్, కోఆర్డినేటర్ విజయసింహ, ఇన్‌చార్జి సిరాజ్, లక్ష్మణ్‌గౌడ్, ఫయాజ్‌ఖాన్, బేగ్, షరీఫ్, వెంకటేశ్, బాబానాయక్, యూసుఫ్, నర్సింగ్‌రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## బీకేగూడలో దశాబ్ది పార్కు ప్రారంభం

అమీర్‌పేట్, జూన్ 19 హరితహారం కార్యక్రమంలో భాగంగా సనత్‌నగర్ డివిజన్‌లోని బీకేగూడ ఎల్‌ఐజీలో దశాబ్ది పార్కును కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి సోమవారం ప్రారంభించారు.




## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



నీళ్లు పోస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి



మొక్కలు నాటుతున్న పోలీసులు

బేగంపేట్ జూన్ 19: పర్యావరణాన్ని పరిరక్షించాలని కార్పొరేటర్ మహేశ్వరి సూచించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం బేగంపేట్‌లో మొక్కలు నాటారు. కార్పొరేటర్ మహేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సూచించారు. బీఆర్‌ఎస్ నాయకులు శ్రీహరి, శ్రీనివాస గౌడ్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటిన పోలీసులు

ఎర్రగడ్డ, జూన్ 19: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ వ్యాప్తంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. బోరబండ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్పీఆర్ హిల్స్‌లోని మైదానంలో మొక్కలు నాటారు. ఎస్‌హెచ్‌వో కామల్ల రవికుమార్, ఎస్సై మనోజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

